నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 14 నవంబర్ 2025 9 పేజీలు

సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి

# పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం

- ఎక్కడ చూసినా చెత్తా చెదారం
- విష జ్వరాల బారిన పడుతున్న గ్రామస్థులు
- గ్రామస్తులకు స్పందించని పంచాయతీ కార్యదర్శి




**సూర్య ఎండపల్లి**

ప్రత్యేక అధికారుల పాలనలో పల్లెల్లో పారిశుధ్యం అధ్వాన్నంగా తయారైంది. గ్రామాల్లో ఎక్కడ చూసినా చెత్తాచెదారం తాండవిస్తుంది రోడ్లపై డ్రైనేజీ నీరు పారుతూ దోమలకు ఆవాసంగా మారుతున్నాయి దీంతో గ్రామస్తులు విష జ్వరాల బారిన పడుతున్నారు. మండలంలోని ఉండెడతో పాటు పలు (మిగతా 2లో)








## చివరి గింజ వరకు రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- సమస్యలకు తావు లేకుండా గ్రౌండ్ లెవల్‌లో అధికారులను ఏర్పాటు చేయాలి
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

చివరి గింజ వరకు రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్స్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.గురువారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్, డాక్టర్ సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, రాజగౌడ్‌లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధాన్యం సేకరణలో మన జగిత్యాల జిల్లాకు సంబంధించి ఎంత ధాన్యాన్ని సేకరించారు అని అడిగి తెలుసుకున్నారు. మన జిల్లాలో వరి మీదనే ఎక్కువగా రైతులు ఆధార పడ్డారని, వారికి ఎటువంటి సమస్యలు రాకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు. గన్ని బ్యాగులు, టార్పలిన్ కవర్లు, వివిధ రకాల యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని అధికారులను సూచించారు. ధాన్యం రవాణాకు సంబంధించి మిల్లర్ల దగ్గర వాహనం ఆగిపోతే రైతుల బాధ్యత కాదని, మిల్లర్ల బాధ్యత అని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో క్లస్టర్ అధికారులు, జిల్లా అధికారులు, (మిగతా 2లో)

# రైతులు అనురాధ కార్తెలో నార్లు నాటాలి

- పంట మార్పిడితోనే అధిక లాభాలు.
- మాట తప్పకుండా.. మడమ తిప్పకుండా సంక్షేమ పథకాల అమలు.
- దేశంలో ఎక్కడ లేని విధంగా 24 గంటల్లో డబ్బులు జమ.
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రైతులు అనురాధ కార్తెలో నార్లు పోయడం వల్ల ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రకృతి సహకరించి పంట చేతికి అందుతుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం మాట తప్పకుండా.. మడమ తిప్పకుండా... భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ (మిగతా 2లో)

# విద్యతో పాటు క్యారెక్టర్ కూడా ముఖ్యం



- సేవా భావం ఉంటేనే వైద్య వృత్తిలో ముందడుగు.
- వైద్య కళాశాల సమస్యలు పరిష్కరిస్తా.
- ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

మెడికల్ విద్యాభ్యాసంలో ఫలితాలతో పాటు క్యారెక్టర్ కూడా ముఖ్యమని,వైద్యుడు సేవా భావం ఉన్నపుడే వైద్య వృత్తిలో రాణిస్తారన్నారు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్. జగిత్యాల జిల్లా (మిగతా 2లో)




# లక్ష్యం మేరకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలి

-వ్యవసాయం, విద్య, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర ప్రభుత్వ పథకాలకు రుణాలు మంజూరు చేయాలి
-ఆర్థిక అక్షరాస్యత, ఆర్థిక మోసాలపై అవగాహన కల్పించాలి
-డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో ఛైర్మన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలోని అన్ని బ్యాంకులు ప్రభుత్వ లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వాలని డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ ఛైర్మన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశాన్ని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో బుధవారం నిర్వహించారు. ముందుగా వ్యవసాయ, గృహ, విద్య రుణాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు పై బ్యాంకుల వారీగా సమీక్ష చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని బ్యాంకులు తమకు కేటాయించిన లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. వ్యవసాయ, విద్య రుణాలు ప్రస్తుతం 50 శాతం పూర్తి చేయాలని, ఆర్థిక సంవత్సరం ముగిసే లోగా 100 శాతం చేయాలని సూచిం చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం రుణం ఇవ్వాలని ఆదేశించారు. బ్యాంక్ ల్లో వినియోగంలో లేని ఖాతాల వివరాలు ఖాతాదారులకు తెలుపాలని, కేవైసీ అప్డేట్ చేయించాలని సూచించారు.వచ్చేనెల 31వ తేదీలోగా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.బ్యాంక్‌లలో అందించే సేవలపై వినియోగదారులకు అవగాహన కల్పించాలని, ఆర్థిక అక్షరాస్యత, ఆర్థిక మోసాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. 1930 / 1945 టోల్ ఫ్రీ నంబర్ పై వివరించాలని, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, స్వానిధి అమలు,(మిగతా 2లో)

# పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాల్లో పారిశుధ్య లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది.సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. ఒక్కో అధికారికి రెండు, మూడు గ్రామాల బాధ్యతలు ఉండడంతో పర్యవేక్షణ లోపం కనిపిస్తుంది. గ్రామాల్లో ఏమైనా సమస్యలున్నా చెప్పుదామంటే పంచాయతీ కార్యదర్శి అందుబాటులో ఉండడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉండేడ గ్రామానికి సంబంధించిన సమస్య ప్రస్తావన కొరకు పంచాయతీ కార్యదర్శినీ స్థానికులు ఫోన్లో సంప్రదించగా స్పందించడం లేదని దీంతో తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక తలలు పట్టుకుంట ఎన్నారు. గతంలో ఏదైనా సమస్య వచ్చిందంటే సర్పంచ్ కు చెప్పే వాళ్ళమని ఇప్పుడు ఏ సమస్య వచ్చినా కార్యదర్శి అందుబాటులో ఉండడం లేదని పల్లెల్లో పారిశుధ్యం సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయిందనీ,అధికారులు అందుబాటులో ఉండడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రభుత్వంగా పిలుచుకునే కాంగ్రెస్ ప్రభుత్వంలో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసిన ప్రజా ప్రభుత్వానికి మచ్చ తెచ్చే విధంగా కొంతమంది పంచాయతీ కార్యదర్శులు ప్రవర్తిస్తున్నారని వారి తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆయా గ్రామాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు పూర్తి పర్యవేక్షణ చేస్తూ పంచాయతీ కార్యదర్శులను బాధ్యతాయుతంగా వ్యవహరించేలా పల్లెల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రైతులు అనురాధ కార్తెలో నార్లు నాటాలి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్, వెన్నం పల్లి గ్రామాల్లో శ్రీరాంపూర్, కునారం పిఎసిఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి తో పాటు పలువురు స్థానిక నాయ కులు పుష్పగుచ్చంతో స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రూ 1234 కోట్లు బోనస్ చెల్లిస్తే, పెద్దపెల్లి నియోజకవర్గం లో రూ 60,02 కోట్లు చెల్లించామని అందులో మీర్జంపేట్ గ్రామ రైతులకు సుమారు కోటి రూపాయల వరకు చెల్లించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు. గత ఐదు పంటల నుండి నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా ఒక్క గింజ వరి ధాన్యం కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తున్నామని, రైతుల ఖాతాల్లో 48 గంటల్లో డబ్బులు జమ చేస్తున్నామని, అదే కాకుండా నియోజకవర్గంలో కొంతమంది రైతులకు 24 గంటల్లోపే ఖాతాల్లో డబ్బులు జమ చేసి దేశ చరిత్రలోనే ఒక చారిత్రాత్మక ఘనత సాధించామ న్నారు. ఒకపక్క ప్రభుత్వాన్ని మెప్పించి, మరో పక్క రైస్ మిల్లుల యాజమాన్యాన్ని ఒప్పించి రాష్ట్రంలో ఎక్కడి లేని విధంగా గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు పెద్దపల్లి నియోజ కవర్గంలో జరుగుతుందన్నారు. గత యాసంగిలో అకాల వర్షాలకు తడిసి రంగు మారిన ధాన్యాన్ని కూడా గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేశామని, గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో క్వింటాలుకు 10 కిలోల నుండి 15 కిలోల వరకు తాలు తప్ప పేరుతో కోతులు పెట్టి ఒక్కొక్క రైతు వద్ద సుమారు 3 లక్షల నుండి 5 లక్షల వరకు మిల్లర్లతో కుమ్మక్కై రైతులను నట్టేట ముంచారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో వెంటనే రైతులకు ట్రక్ షీట్ అందించాలని ఎటువంటి ఇబ్బంది ఏర్పడ్డ కేంద్రాల నిర్వహణ కులే బాధ్యత వహించాలన్నారు. బుధవారం నుండి రైతుల ఖాతాల్లో బోనస్ జమ జరుగు తుందన్నారు. గత యాసంగిలో అధికారులను అప్రమత్తం చేస్తూ స్థానిక నాయకులకు సూచనలు సలహాలు చేస్తూ చివరి వరకు సాగునీరు అందించిన ఘనత మాదే నన్నారు. గత ఎన్నికల ముందు గడపగడపకు ప్రచార సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా మాట తప్పకుండా.. మడమ తిప్పకుండా అమలు చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో రైతులకు యూరియా కొరత లేకుండా చూస్తామని, రైతులు నానో యూరియా, నానో డి ఏ పి లను వాడాలని సూచించారు. హరీష్ రావు, కేటీఆర్ బావ, బామ్మర్దులు అబద్ధాల్లో పోటీపడి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.పదేళ్ల కాలంలో దోచుకున్నది చాలక మళ్ళీ కొత్త బిచ్చగాడు పొద్దెరగడు అనే రీతిలో ప్రజల ముందుకు వస్తున్నారని వారి మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని పేర్కొన్నారు. మీర్జంపేట్ గ్రామస్తుల కోరిక మేరకు సమ్మక్క సారలమ్మ జాతర రహదారి నిర్మాణం పనులు చేపడుత ామని, గ్రామ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి,మాజీ జెడ్పీటిసి లంక సదయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ లు ఈద సత్యనారాయణ రెడ్డి, డొంకెన మొగిలి, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, నాయకులు బంగారు రమేష్, మాదాసి సతీష్, పోచాల సదానందం, మొగిలి సదానందం, పనాస మల్లయ్య, ఎండి సజ్జు, అరెల్లి రమేష్, ఏ ఈ ఓ స్పందన, సీఈఓ లు కోలేటి శ్రీనివాస్, బోడకుంట విజేందర్, ఎనగంటి రవి, గాజుల మోహన్, నేదురు రమేష్, మంద రాజిరెడ్డి, కదురు మల్లారెడ్డి, కొనుకటి శ్రీకాంత్, ఎండి రహీం, దోబిల సంపత్, రామచంద్రం,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# అంధకారంలో కూరగాయల మార్కెట్

## - వెలుతురు లేక చీకట్లోనే విక్రయాలు - కనీస వసతులు లేక అవస్థలు

## - పట్టింపులేని గ్రామపంచాయతీ అధికారులు

**సూర్య గంభీరావుపేట**

కూరగాయల మార్కెట్ అంధకారంలో ఉండడం వలన క్రయవిక్రయదారులు చీకట్లోనే కూరగాయలు అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మండల కేంద్రంలోని డైలీ కూరగాయల మార్కెట్లో అంధకారంలోనే క్రయ విక్రయాలు కొనసాగిస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుండి రైతులు కూరగాయల వ్యాపారులు వచ్చి కూరగాయలు విక్రయించుకునేందుకు వసతులు కల్పించడం లేదు. ఇక్కడికి వచ్చిన రైతులు వ్యాపారులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎలాంటి వసతులు లేకున్నా నడిరోడ్డుపై కూరగాయలు విక్రయిస్తున్నారు. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూనే వ్యాపారాలు చేస్తున్నారు. వేకువ జామునే నుంచే వివిధ గ్రామాలకు చెందిన రైతులు వ్యాపారులు ఇక్కడికి చేరుకుంటారు. రైతుల నుంచి కూరగాయలు కొని వ్యాపారులు విక్రయిస్తూ ఉంటారు. గ్రామపంచాయతీ అధికారులు లక్షల రూపాయల తైబజార్ వేలం వేసి, రైతుల దగ్గర నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. వసూలు మీద ఉన్న శ్రద్ధ వసతులు కల్పించడంలో లేదనే విమర్శలు లేకపోలేదు.



అంధకారం, మరుగుదొడ్లు మార్కెట్ యార్డు తో పాటు ఇలాంటి వసతులు లేవు. అయినా ఇక్కడే ఏళ్లుగా వ్యాపారాలు చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కనీస వసతులు కల్పించాలని రైతులు వ్యాపారస్తులు కోరుతున్నారు.

# చివరి గింజ వరకు రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆర్డీఓలు, అదనపు కలెక్టర్ రెవెన్యూ ప్రతి రోజు సెంటర్లను సందర్శిం చాలని, సెంటర్లలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సింగిల్ విండో ఛైర్మన్లను రైతులచే ఎన్నుకోబడతారు కావున వారికి రైతుల సమస్యల గురించి అవగాహన ఉంటుందని, ప్రభుత్వం సానుకూలంగా ఉండి చైర్మన్ పదవి కాలం పొడిగించిందని, ప్రతి సెంటర్ వద్ద సింగిల్ విండో చైర్మన్ లు ఉండే విధంగా చూడాలని కోరారు. సమస్యలకు తావు లేకుండా గ్రౌండ్ లెవల్ లో రైతుల పక్షాన ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురా వాలని తెలిపారు. ఈ సమావేశంలో జగిత్యాల, మెట్ పల్లి ఆర్డీఓ లు మధు సుధన్, శ్రీనివాస్, ట్రైని డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, క్లస్టర్ అధికారులు, ప్యాక్స్ చైర్మన్ లు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు, ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం మేరకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

పురోగతి పై సమీక్ష చేశారు. నాబార్డ్ అందించే వివిధ రుణాలపై రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ శేషాద్రి, ఎల్ డీ ఎం మల్లికార్జున రావు, ఆర్బీఐ ఏజీఎం రాములు సహావత్, నాబార్డ్ డీడీఎం దిలీప్, యూబీఐ డీజీఎం అపర్ణ రెడ్డి, ఎస్బీఐ ఏజీఎం వెంకటేష్, ఆయా బ్యాంకుల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్యారెక్టర్ కూడా ముఖ్యం.

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో గురువారం జరిగిన ఇండక్షన్ ప్రోగ్రామ్ వైట్ కోట్ సెర్మోని కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొనీ మొదటి సంవత్సరం లో ఉత్తమ పలితాలు సాధించి డిస్టింగ్షన్ లో పాసైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు ,మెడల్స్ అందజేసి సత్కరించారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ని కళాశాల ప్రిన్సిపల్ మెమెంటో అందజేసి శాలువా తో సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సహకారం తో40 కోట్ల పెండింగ్ బకాయిలు విడుదలతో మెడికల్ కాలేజీ పనులు త్వరిత గతిన జరుగుతున్నాయనీ, కళాశాల లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే మంత్రి తో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. మెడికల్ అభ్యాసం తో పాటు వైద్య రంగం లో నూతన సాంకేతికత పై కూడా పట్టు ఉండాలన్నారు. ఎన్ ఎం సి ప్రకారం అన్ని రూల్స్ పాటిస్తూ ఉండడం వల్ల నే జగిత్యాల మెడికల్ కళాశాల కు ఆమోదం లభించిందనీ తెలిపారు. యోగా మెడిటేషన్ అదనపు కార్యక్రమాలు మెడికల్ కాలేజీలో చేపట్టడం అభినందనీయమన్నారు. మొదటి సంవత్సరంలో ఉత్తమ పలితాలు సాధించిన విద్యార్థులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.సునీల్ ,సూపరిండెంట్ డా.కృష్ణ మూర్తి,వైస్ ప్రిన్సిపాల్ అర్చన, ప్రొఫెసర్స్ హెచ్ ఓ డి లు, మెడికల్ విద్యార్థులు, తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కూల్చిన దారి మైసమ్మ గుళ్ళలో ప్రత్యేక పూజలు చేసిన మనాలి ఠాకూర్

## - ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సొంత ఖర్చులతో గుళ్ళు పునర్నిర్మాణం

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఇటీవల అధికారుల తప్పిదం వల్ల దారి మైసమ్మ గుళ్ళను అధికారులు కూల్చివేయగా వాటిని పునర్నిర్మాణం చేసి గురువారం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ ఆ గుళ్ళలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారుల తప్పిదం వలన కొన్ని మైసమ్మ గుడులు కూల్చివేయడం తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని అన్నారు. గుళ్ళు కూల్చివేత విషయం తెలిసిన వెంటనే రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ స్వయంగా ముందుకొచ్చి, ఆ గుడులను తన సొంత ఖర్చుతో పునర్నిర్మాణం చేపిస్తునా ్నరని చెప్పారు. నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభం అయ్యాయని, కొత్తగా ఆకర్షణీయంగా గుడుల పునర్నిర్మాణం పూర్తి అవుతుందని చెప్పారు. భక్తుల మనసులో ఉన్న ఆధ్యాత్మికతకు గౌరవం ఇవ్వాల్సిందేనని, మైసమ్మ అమ్మవారి ఆలయం మళ్లీ కాంతులీనడం రామగుండం ప్రజల విశ్వాసానికి ప్రతీక అని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా బస్తీవాసులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇల్లంతకుంట ప్రభుత్వ కళాశాలలో ఇంగ్లీష్ కాలిగ్రఫీ శిక్షణ

**సూర్య.ఇల్లంతకుంట.**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోఇంగ్లీష్ కాలిగ్రఫీపై ప్రత్యేక శిక్షణా శిబిరాన్ని గురువారం నిర్వహించారు.విద్యార్థుల్లో అందమైన హస్తలేఖనంపై అవగాహన పెంపు,రాతశైలి అభివృద్ధి, అక్షరాల రూపకల్ప నలో నైపుణ్యం పెంపు లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రసిద్ధ కాలిగ్రాఫర్ దిడ్డి సతీష్ విద్యార్థులకు అక్షర నిర్మాణ విధానాలు, పెన్ హెూల్డింగ్ టెక్నిక్స్, స్పేసింగ్, స్ట్రోక్స్ ప్రాధాన్యతను వివరించారు. అందమైన హస్తలేఖనం కేవలం ఒక కళ మాత్రమే కాకుండా విద్యార్థుల క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసానికి ప్రతీక అని స్పష్టం చేశారు. రాతలో అందం పెరిగితే ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు .ప్రిన్సిపల్ దేవరాజం మాట్లాడుతూ నేటి పోటీప్రపం చంలో అందమైన హస్తలేఖనం



యొక్క ప్రాముఖ్యతని వివరించారు. పాఠ్యాంశాల అధ్యయనం ఎంత ప్రధానమో, అందమైన చేతి రాత కూడా అంతే అవసరమని సూచించా రు. ముఖ్యంగా పోటీ పరీక్షలు, నోట్స్ తయారీ, సమాధాన పత్రాలు రాయడంలో అందమైన చేతిరాత విద్యార్థులకు అదనపు ప్రయోజనంగా నిలుస్తుందని అన్నారు.ఇంగ్లీష్ లెక్చరర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిరోజూ నిరంతర సాధన ద్వారా ప్రతి విద్యార్థి అద్భుతమైన చేతిరాతను అలవాటు చేసుకోవచ్చని ప్రేరణనిచ్చారు. హస్తలేఖన అభ్యాసానికి ప్రతిరోజూ కొంత సమయం కేటాయించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో లెక్చరర్లు నయీంఉద్దీన్, మల్లారెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్, జీవన్, శంకర్, మమత, రాజశేఖర్, దేవరాజ్, కిషోర్, రమేశ్, యాదగిరి, లింగమూర్తి పాల్గొని శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కాలిగ్రఫీపై పట్టు సాధించారు. శిక్షణ అనంతరం వారు తమ అనుభవాలను పంచుకుంటూ, శిక్షణలో నేర్చుకున్న పద్ధతులను పాటించి హస్తలేఖనాన్ని మరింత మెరుగుపరచుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఫాస్ట్ ట్రాక్ కోర్టు జడ్జిగా రాధిక జైస్వాల్ బాధ్యతలు

**- వేములవాడ బార్ అసోసియేషన్ ఘన సత్కారం**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఫాస్ట్ ట్రాక్, ఫోక్సో కోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన రాధిక జైస్వాల్ ని గురువారం వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో కార్యవర్గం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రాధిక జైస్వాల్ ను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం రాజన్న లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, కటకం జనార్ధన్, నాగుల సంపత్ కుమార్, బొజ్జ మహేందర్, గుజ్జే మనోహర్, గుడిపల్లి మహేష్ కుమార్, రాజశేఖర్ ,మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ అన్నపూర్ణ ఉన్నారు.

## సర్కార్ ధవఖాన వైద్య పరికరాల తరలింపు

**- అడ్డుకున్న గ్రామస్థులు**

**సూర్య.ఇల్లంతకుంట**



మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలోని సర్కార్ ధవఖాన లోని వైద్య పరికరాలను సమాచారం లేకుండా తరలించే యత్నాన్ని గుర్తించిన పలువురు రైతులు మాజీ సర్పంచ్ గోడిశేల జితేందర్ గౌడ్,సీపీయం జిల్లా కార్యదర్శి గన్నేరం నర్సయ్య, నాయకుల దృష్టికి ఫోన్ ద్వారా సమాచారం అందించగా గ్రామస్తులు వెళ్లి అడ్డుకున్నారు. వారు అధికారులతో మాట్లాడి అట్టి పరికరాలు, సామాగ్రీ ని తిరిగి పెట్టించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి లేక చాలా ఇబ్బంది అవుతుందని అప్పటి మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డా.రసమయి బాల కిషన్ దృష్టికి తీసుకు వెళ్లగా ఆయన వెంటనే స్పందించి పెద్దలింగాపు రంలో రూ.ఒక కోటి 56 లక్షలతో రసమయి బాలకిషన్ నిధులు మంజూ రు చేసి,అధికారులతో మాట్లాడి అతి త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేయగా వెంటనే గుత్తేదారు సంవత్సర కాలం లోపలను పూర్తి చేసి నట్లు గుర్తుకు చేశారు. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనా రాయణ ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించారు. అనంతరం అట్టి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆస్పత్రి సిబ్బంది లేక గ్రామ ప్రజలు నానా తిప్పలు పడుతు ఒడగా పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా ఎవరు కూడా స్పందించడం లేదన్నారు.ఏ సమాను ఆసుపత్రి నుంచి బయటకు వెళ్లిన ప్రభుత్వ ఆసు పత్రి డాక్టర్, సిబ్బంది బాధ్యత వహించవలసి ఉంటుందని, మరల తరలి ంచే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.ప్రజలకు అందు బాటు లో సిబ్బంది, మెడిసిన్ లేకపోతే ఊరుకోమని ధర్నా చేసేందుకు వెనకడబోమని హెచ్చరించా రు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు ఎలివేన్ రమేష్, అంతగిరి రాజు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**- జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్**

**సూర్య గంభీరావుపేట**



విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్ సూచించారు. గంభీరావుపేట మండలంలోని నాగంపేట జెడ్పి హెచ్ ఎస్ పాఠశాలను గురువారం సందర్శి ంచారు. మధ్యాహ్న భోజనశాలను పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకా రం నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. అనంతరం రికా ర్డులు, టీచర్ డైరీ, యూనిట్ ప్లాన్, అటెండెన్స్ రిజిస్టర్, లీవ్ అకౌంట్ రిజిస్టర్ స్టూడెంట్ రిజిస్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సంటి గంగారాం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల ఎల్లయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులప్రధాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు**

**- వలస సుభాష్ చంద్రబోస్**

**సూర్య.ఇల్లంతకుంట**



నేడు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరా బాద్ లోని మినీ రవీంద్ర భారతి లో నిర్వహించతల పెట్టిన రాష్ట్ర స్థాయి బాలమిత్ర అవార్డుల ప్రధానో త్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రముఖ సంఘ సేవకులు, బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ గురువారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారి విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల బాలికలకు వారిలో నైపుణ్యాలు వెలికి తీసేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. వారిలో దాగివున్న సృజనాత్మక శక్తి పెంచేందుకు దోదపడు తుందని తెలుపుతూ వివిధ రంగాలైన చిన్నారి విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో బాలమిత్ర అవార్డులు ఈ నైపుణ్యం గల విద్యార్థులకువివిధ రంగాలు,దేశభక్తి పాటలు, భరతనాట్యం,గిటార్,కీబోర్డు ప్లేయింగ్,ఫ్లూటు, పర్వతాహెూరన, యోగా, చిత్రలేఖనం, కార్టూన్స్, కవిత్వం,జానపద నృత్యం, జానపద పాటలు, మిమిక్రీ,మ్యాజిక్,సైకిలింగ్, వాలీబాల్,కబడ్డీ,ఖో ఖో బ్యాట్మెంటన్, చెస్,ఫుట్ బాల్, రన్నింగ్,జాతీయ సమైక్యత శిబిరం, కరాటే, కూచిపూడి, కోలాటం, తబలా,బతుకమ్మ, స్విమ్మింగ్,బాస్కెట్బాల్, స్కిటింగ్, టెన్నిస్, అర్చరి,ఈ రంగాలలో నైపుణ్యం గల విద్యార్థులకు రాష్ట్ర స్థాయి బాలమిత్ర అవార్డులు ఘనంగా నిర్వహిస్తున్నట్టువివరిస్తూ తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర కమిటీ నాయకులు పాల్గోనున్నట్లు తెలిపారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర కౌన్సిలర్ గా కట్ట నర్సింహారెడ్డి

**సూర్య. ఇల్లంతకుంట**



మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన కట్ట నర్సింహారెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిలర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈ ఎన్నిక ప్రక్రియ జరిగింది.నర్సింహారెడ్డి ఎంపిక పట్ల ఇల్లంతకుంట మండల రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు టి. మోహన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కె. రాజయ్య కోశాధికారి ఎస్.మల్లేశం, వైస్ ప్రెసిడెంట్ జలపతి రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు సిహెచ్. బాలనాగచారి,కే.మోహన్ రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు.

## న్యాయవాదిపై పోలీసుల దాడి దుశ్చర్య

**- బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం**

**- దాడికి నిరసనగా విధులు బహిష్కరణ**

**సూర్య, వేములవాడ**



నిర్మల్ కోర్టులో విధులు నిర్వర్తిస్తున్న న్యాయవాది పి.అనిల్ కుమార్ పై పోలీసుల దాడిని వేములవాడ బార్ అసోసియేషన్ ఖండించింది. ఈ సందర్భంగా గురువారం విధులు బహిష్కరించి, ప్రధాన ద్వారం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ వృత్తి ధర్మంలో భాగంగా విధులు నిర్వహిస్తున్న న్యాయవాది అనిల్ కుమర్ పై అక్కడి సీఐ కృష్ణ, ఎస్సైలు సంజీవ్, అశోక్, వారి సిబ్బంది విధులను అడ్డుకోవడమే కాకుండా, వాహనాన్ని ధ్వంసం చేయడం దుశ్చర్య అన్నారు. న్యాయవాదిపై దాడికి పాల్పడిన పోలీసులను ప్రభుత్వం సస్పెండ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, నాగుల సత్యనారాయణ నేరెళ్ల తిరుమల గౌడ్, రేగుల దేవేందర్,పొత్తూరు అనిల్ కుమార్,విద్యాసాగర్ రావు పురుషోత్తం, పిట్టల మనోహర్, కటకం జనార్ధన్, గోపికృష్ణ, వెంట రాజు, పర్లపెల్లి అంజయ్య, బొజ్జ మహేందర్, మహిళ న్యాయవాదులు తదితరులున్నారు.

## కేజీబివి విద్యార్థులకు కెరీర్ చార్ట్స్ పంపిణీ

**సూర్య, వేములవాడ**



వేములవాడ మహాలక్ష్మి వీధి, వేములవాడ రూరల్ మండలానికి చెందిన మర్రిపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో 10వ తరగతి, ఇంటర్ విద్యార్థినులకు జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు, వీడి ఫౌండేషన్ వ్యవస్థాపకులు దండు వినోద్ అధ్వర్యంలో గురువారం కెరీర్ చార్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెరీర్ చార్ట్స్ విద్యార్థినుల్లో ఉన్నత విద్యపై అవగాహన పెంచడం, భవిష్యత్తు లక్ష్యాల సాధనకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంద మనోహర్, వంగ మహేందర్, నవీన్, నాగండ్ల మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానికులు పాల్గొన్నారు



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

శుక్రవారం 14 నవంబర్ 2025 4


## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల నిరసన, విధుల బహిష్కరణ

**సూర్య కోరుట్ల టౌన్**

నిర్మల్ కోర్టు ప్రాంగణంలో న్యాయవాది పుట్ట అనిల్ కుమార్ పై పోలీస్ దాడిని నిరసిస్తూ కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవ్యవస్థపైనే దాడులుగా భావిస్తున్నామన్నారు.న్యాయ పరిరక్షణ,న్యాయవాదుల భద్రతకై అద్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమలులోకి తేవాలని డిమాండ్ చేసారు. భవిష్యత్‌లో న్యాయవాదులపై దాడులు జరిగితే న్యాయవాదులందరం ఏకమై పోరాడతారన్నారు.అవసరమైతే ప్రభుత్వం మెడలు వంచైనా



అద్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు కొరకు ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నామని కోరుట్ల బార్ అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు.ఇదే కార్యక్రమంలో ఇటీవల ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన బాంబు దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించగా,గాయపడిన వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్, జాయింట్ సెక్రటరీ చిలివేరి రాజ శేఖర్, స్పోర్ట్స్ సెక్రటరీలు ఫసియుద్దీన్, సుతారి నవీన్ కుమార్,సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ - కడకుంట్ల సదశివ రాజు, గోనే సదానంద్ నేత, చాప వందన, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ - రాసభక్తుల రాజ శేఖర్, ఊరడి నరేందర్, లైబ్రరీ సెక్రటరీ మర్రిపల్లి గంగాధర్, సీనియర్ న్యాయవాదులు చాప కిషోర్, కొలుగూరి శ్రీపతిరావు,అలాగే పలువురు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## రైతులు వరి కొయ్యలను కాల్చవద్దు

**సూర్య ఎండపల్లి**



రాబోయే యాసంగి సీజన్ కోసం ముందస్తుగా రైతులు ప్రణాళిక చేసుకోవాలని,రైతులు వరి కొయ్యలకు నిప్పుపెడితే భూమి సారాన్ని కోల్పోతుంది,దిగుబడీ తగ్గుతుంది ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది,పొలాన్ని కలియ దున్నితేనే పంటకు మేలు కలుగుతుందని మండల వ్యవసాయ అధికారి కే మహేష్ తెలిపారు, పచ్చి రొట్టె ఎరువులు, జీలుగ వంటి విత్తనాలను వేసి ఏపుగా పెరిగిన తర్వాత పొలంలో కలియ దున్నితేనే భూమి సారాన్ని పెంచుతుంది కూలీల కొరత ఉన్నచోట కొయ్యలను చిన్న ముక్కలుగా చేయడానికి ప్రత్యేక యంత్రాన్ని ఉపయోగించవచ్చు,మిషన్‌తో హార్వెస్టింగ్ చేసే సమయంలో పైకి కోయడం ద్వారా కొయ్యలు పెద్దగా మిగిలిపోతున్నాయి. అవసరమున్న రైతులు కొంత గడ్డిని కోసి తీసుకొచ్చుకుని మిగిలిన దానిని అక్కడే వదిలేస్తున్నారు. దీంతో దున్నే సమయంలో నాగళ్లకు అడ్డుగా వస్తున్నాయని రైతులు వరికొయ్యలతోపాటు గడ్డిని కూడాకాలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. దీనివల్ల అధిక నష్టాలు వచ్చే అవకాశముందని, కొయ్యలను కాల్చడం వల్ల భూమిలోని ముఖ్యమైన సూక్ష్మజీవులు పోషకాలు నశిస్తాయి ఇది భూసారం తగ్గిస్తుంది వరి కొయ్యలను కాల్చడం వల్ల వాయు కాలుష్యం ఏర్పడుతుంది, పొలంలో ఉపయోగపడే సూక్ష్మజీవులు కూడా నశించిపోతాయి,కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ వరికొయ్యలను తగులబెట్టొద్దని వ్యవసాయాధికారులు రైతులకు సూచిస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమంలో ప్రగతిలో కాళోజి స్ఫూర్తి దాయకుడు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ ఉద్యమంలో ప్రజాకవి కాళోజి సేవలు మరవలేవని, కాళోజి సాహిత్యం ముందు తరాలకు ఆదర్శప్రాయమని కళాశ్రీ అధినేత గుండేటి రాజు కొనియాడారు.గురువారం స్థానిక దేవిశ్రీ గార్డెన్ లో కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల ఆధ్వర్యంలో ప్రజాకవి స్వర్గీయ కాళోజి నారాయణ రావు వర్ధంతి సందర్భంగా కాళోజి చిత్ర పటానికి పూల మాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం వహించి ఘనంగా నిర్వహించారు. కవులు, కవయిత్రులు కాళోజి సాహిత్యం పై కవితా గానం ఆలపించారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, కవయిత్రులు అయిత అనిత, మద్దెల సరోజన, లక్కరాజు శ్రీలక్ష్మీ, కటుకం కవిత, ములస్తం లావణ్య, ఓదెల గంగాధర్, మద్దెల ప్రభాకర్, సవిత కంకటి, మాడిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

## కంటి ఉచిత వైద్య శిబిరంలో 80 మందికి పరీక్షలు

**సూర్య - కథలాపూర్**

మండలంలోని బొమ్మెనలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 80 మందికి పరీక్షలు నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రెకుర్తి ఐ హాస్పటల్ నిర్వహించిన కంటి ఉచిత వైద్య శిబిరంలో 80 మందిని పరీక్షించి 35 మందిని గుర్తించి రెకుర్తి ఐ హాస్పిటల్ కు ఆపరేషన్ నిమిత్తం పంపించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రేజియన్ ఛైర్మన్ గుంటుక సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి జవిడి ప్రతాప రెడ్డి, కోశాధికారి పిడుగు ప్రసాద్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు పిడుగు సంజీవ రెడ్డి, కొమ్ముల కిషాన్ రెడ్డి, ముస్కు శ్రీనివాస్ రెడ్డి, పుంద్ర జనార్ధన్ రెడ్డి,గడ్డం శేఖర్ రెడ్డి, అరిసెల రాజు, తాళ్ళపల్లి సతీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## భౌతిక దాడులను తీవ్రంగా ఖండించిన కోరుట్ల ట్రస్మా

**సూర్య కోరుట్ల టౌన్**



వరంగల్‌లో ఒక దురదృష్టకర సంఘటన చోటుచేసుకుంది.కొంతమంది విద్యార్థి సంఘ సభ్యులు పాఠశాల యాజమాన్యంపై శారీరక దాడికి పాల్పడ్డారు.ఈ ఘటనను ట్రస్మా కోరుట్ల తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని ట్రస్మా ప్రెసిడెంట్ భారీ,సెక్రటరీ వెంకటేష్ తెలియజేశారు.పాఠశాలలు విద్య,శాంతి,క్రమశిక్షణకు నిలయాలు ఇలాంటి చర్యలు విద్యా వాతావరణాన్ని భంగపరుస్తాయి.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మరియు విద్యార్థి నాయకులు సంయమనంతో సత్సంబంధాలను కలిగివుండాలని ట్రస్మా కోరుట్ల డిమాండ్ చేస్తోంది.అలాగే బాధిత పాఠశాల యాజమాన్యానికి పూర్తి మద్దతు తెలుపుతోంది.ట్రస్మా కోరుట్లకి చెందిన పాఠశాల నిర్వాహకులు మరియు ప్రతినిధులు కేరళ స్కూల్, కోరుట్లలో సమావేశమై ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు.ఈ సమావేశంలో వివిధ స్కూల్స్ కరస్పాండెంట్స్ ఎం.ఏ.బారి, వెంకటేశ్,దీపక్, మహాదేవ్,సత్యనారాయణ,బాలాజీ దామోదర్,రమేశ్,సిద్ధార్థ శంకర్ పాల్గొనడం జరిగింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య మల్యాల**



మల్యాల మండలంలోని మద్దుట్ల గ్రామంలో గురువారం మ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి మార్కెట్ కమిటీ ఛైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి దారం ఆదిరెడ్డి లక్ష్మణ్ చారి నక్క అనిల్ భూమన్న కిషన్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు

## కల్లూరు లో ఉచిత మెగా వైద్యశిబిరం

**సూర్య కోరుట్ల రూరల్**




కల్లూరు గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం జగిత్యాల జిల్లా, కోరుట్ల మండల కేంద్రంలోని కల్లూరు గ్రామం లో నిర్వహిం చారు. గ్రామస్తులకు ఉచిత మెగా వైద్య శిబిరంలో ఈ శిబిరంలో 200 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ హర్షిత్ వైద్య పరీక్షలు చేశారు అవస రమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ పరిక్షలు వైద్యులు నిర్ధారించారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ,ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వైద్యులు వెల్లడిం చారు. ఈ శిబిరంలో మాజి సర్పంచ్ వనతడుపుల అంజయ్య, కార్యదర్శి సరిత, పి నారాయణ, పి నర్సయ్య, జి. కిషన్, ఎస్. మల్లయ్య గ్రామ సభ్యులు మరియు ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, సాయితేజ, కోఆర్డినేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్సై కిరణ్ కుమార్**

**సూర్య పెగడపల్లి**



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద సైబర్ నేరాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ సెల్ ఫోన్ లో వచ్చే అనవసరమైన లింకులను ఓపెన్ చేయొద్దని, బ్యాంక్ అధికారులు అని చెప్పి ఫోన్ చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్సై సూచించారు. ఎవరైనా అనుకోకుండా సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 నంబర్ కు కాల్ చేయడంతో పాటు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఎస్సై కిరణ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## మండల పంచాయతీ కార్యదర్శి గా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్

**సూర్య కోరుట్ల రూరల్**



ఇటీవలే నిర్వహించిన గ్రూప్ 2 ద్వారా నియమి తులైన శ్రీ సిర్నెని రాజశేఖర్ ఈ రోజు కోరుట్ల మండల పంచాయతీ అధికారిగా భాధ్యతలు స్వీకరించారు. ఆయననుఎంపీడీఓ రామకృష్ణ పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు.

## నాణ్యమైన బొగ్గు సరఫరా మన కర్తవ్యం

**-జిఎం లు నరేంద్ర, కొలిపాక**

**సూర్య, సెంటినరీ కాలనీ**

వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడం మన కర్తవ్యంగా భావించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నవంబర్ 13 నుండి 19వ తేది వరకు నిర్వహిస్తున్న బొగ్గు నాణ్యత వారోత్సవాలను గురువారం రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జిఎం కార్యాలయ ఆవరణలో సింగరేణి నాణ్యత పథకాన్ని ఆవిష్కరించారు. తదుపరి సింగరేణి సంస్థ ఉద్యోగులందరికీ అవగాహన కల్పించడం కోసం ముద్రించిన గోడ పత్రికలు, కరపత్రాలు ఆవిష్కరించారు.




తదుపరి ఉద్యోగులందరం కలిసికట్టుగా బొగ్గు నాణ్యత పెంపుదలకు కృషి చేస్తామని, తద్వారా సంస్థ, తెలంగాణ రాష్ట్ర, దేశ పురోభివృద్ధికి ఇతోధికంగా పాటుపడతామని అందుకు కంకణ బద్ధులమవుతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ మార్కెట్లో ఇతర బొగ్గు సంస్థలకు దీటుగా సింగరేణి సంస్థ కూడా తన బొగ్గు నాణ్యత ప్రమాణాలను మరింతగా పెంచుకోవలసిన అవసరం ఇంతో ఉందని, నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి ప్రతి సింగరేణియుడు తన వంతు కృషి చేయాల్సిన అవసరం ఉందని వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడం మన కర్తవ్యంగా భావించాలని అన్నారు. అప్పుడే వినియో గదారులకు సంపూర్ణ విశ్వాసాన్ని కలిగించటం సాధ్యమవుతుందని తెలియజేశారు. నాణ్యత వారోత్సవాలను పురస్కరించుకొని ఏరియాలోని వివిధ గనులు,విభాగాలలో సంబంధిత విభాగతిపతులు నాణ్యత వారోత్సవాలను ప్రారంభించి ఉద్యోగులందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య , ఎస్వోటు జిఎం బండి సత్యనారాయణ, నాణ్యత విభాగాధిపతి బి.వి.సత్యనారాయణ, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గోపగోని మల్లేష్ గౌడ్‌కు అత్యుత్తమ సేవా పురస్కారం

**- అభినందిస్తున్న గ్రామస్తులు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన గోపగోని మల్లేష్ గౌడ్ గత 25 సంవత్సరాలుగా ప్రైవేటు విద్యారంగ సంస్థలలో కరీంనగర్ లో హాస్టల్ వార్డెన్ ఇన్చార్జిగా పనిచేస్తున్నాడు. భారత్ స్కౌట్ & గైడ్స్ అడ్వాన్స్ లెవెల్ శిక్షణ పొంది మరియు లీడ్ ఇండియా ట్రైనర్ గా శిక్షణ పొంది తను పనిచేస్తున్న విద్యాసంస్థలలోని విద్యార్థులకు స్కౌట్ మాస్టర్ గా లీడ్ ఇండియా ట్రైనర్ గా హాస్టల్ ఇన్చార్జిగా క్రమశిక్షణ, పట్టుదలతో దేశభక్తి దైవభక్తి తో కూడిన నిష్ణాతులైన విద్యార్థులుగా తీర్చిదిద్దుతూ వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటునందిస్తూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీ ప్రపంచంలో డాక్టర్స్, ఇంజనీర్స్, సాఫ్ట్వేర్స్ పోలీస్ మరియు రాజకీయ రంగాలలో వేలాదిమంది తమ విద్యార్థులను ఉన్నత స్థానాలలో నిలిపే దిశగా వారి కృషి ఎంతగానో ఉంది. వారు వారి కన్న పిల్లల కన్నా



హాస్టల్ విద్యార్థుల వద్ద ఎక్కువ సమయాన్ని వెచ్చిస్తూ వారి సర్వతో ముఖాభివృద్ధికి జన్మదిన శుభాకాంక్షలు తోడ్పడుతున్నారు. ఇందుకుగాను గురుసు స్టూడెంట్స్ & పేరెంట్స్ అనే ఆర్గనైజేషన్ వారు మరియు స్కై ఫౌండేషన్ వారు సంయుక్తంగా ఈ నవంబర్ నెల 11న జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా విద్యారంగంలో ( ప్రైవేట్ మరియు ప్రభుత్వ )విశిష్ట సేవలు అందించిన గోపగోని మల్లేష్ గౌడ్ సేవలను గుర్తించి సంస్థ జాతీయ అధ్యక్షులు గంగారపు మల్లేశం సుమలతలు మరియు ట్రస్మా రాష్ట్ర కన్వీనర్ సౌగాని కొమరయ్య చేతుల మీదుగా (వరల్డ్ బెస్ట్ గురు ) అవార్డు కరీంనగర్ కళాభారతిలో ఈనెల నవంబర్(8 నుండి 14 వరకు) నిర్వహిస్తున్న విద్యా దినోత్సవం భారతదేశపు మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని మరియు భారతదేశ మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవం సందర్భాలను పురస్కరించు కొని అందిస్తున్న గౌరవ పురస్కారాలలో భాగంగా) వారు నవంబర్ 12న బుధవారం రోజు సాయంత్రం జరిగిన కార్యక్రమాలలో భాగంగా అవార్డు అందించి శాలువాతో సత్కరించి,సర్టిఫికెట్, జ్ఞాపికను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్ స్టూడెంట్స్ & పేరెంట్స్ సంస్థ ప్రతినిధులు అవధానుల మురళీకృష్ణ గున్నాల లక్ష్మణ్ ఎండి మౌలానా షేక్ ఫరీదా భాను శారద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు మల్లేష్ కు ఈ పురస్కారం రావడం పట్ల శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, పెగడపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అరెల్లి సుజాత- రమేష్ , గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఈనెల 16 న తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపెల్లి జిల్లా కమిటీకి ఎన్నికలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పెద్దపెల్లి జిల్లా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఈనెల 16న నిర్వహించడం జరుగుతుందని ఆ సంఘం రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి, జిల్లా ఎన్నికల అధికారి చిలుక శ్రీనివాస్ గురువారం చేసిన ప్రకటనలో తెలిపారు.తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపెల్లి జిల్లాలో సభ్యత్వం తీసు కున్న కేంద్ర, రాష్ట్ర, పబ్లిక్ సెక్టార్ సంస్థల పద్మశాలి ఉద్యోగులు ఈనెల 16 ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు జిల్లాలోని రామగిరి మండల కేంద్రం (మంథని-పెద్దపల్లి-గోదావరిఖని కూడలి) సెంటినరీ కాలనీలోని శ్రీపాద భవన్ ఆవరణలో జరిగే జిల్లా కమిటీ ఎన్నికలకు సభ్యులందరూ అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు 23 మంది కార్యవర్గ కార్యవర్గం ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## ఘనంగా విద్యార్థి జన్మదిన వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థి రిశ్వంత్ కుమార్ జన్మదిన వేడుకలను గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఘనంగా నిర్వహించారు.రిశ్వంత్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సంతోషాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. అబ్బాయికి వారు స్వీట్లు తినిపించి, దీవించి, ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ సకల సౌకర్యాలు, చక్కటి ఉచిత విద్యను అందిస్తున్న ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లల్ని చదివించాలని ఆయన తల్లిదండ్రులను కోరారు. తమ పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలలకు పంపించి వేలాది రూపాయల డబ్బులు వృధా చేసుకోవద్దని ఈర్ల సమ్మయ్య తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ కుమార్, ఎడ్ల స్రవంతి, మధ్యాహ్న భోజన నిర్వాహకులు విజయలక్ష్మి, ధరణి రజిని, పైడిపల్లి సతీష్ విజయలక్ష్మి, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

## నూతన ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామంలో స్వర్గీయ శ్రీపాదరావు స్మారక నూతన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. రైతులు ఐకెపి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 అధికారుల సంఘం అధ్యక్షుడు గా కోల

**సూర్య, సెంటినరీ కాలనీ**







ఆర్జీ-3 డివిజన్ అధికారుల సంఘం(సిఏంఓఏఐ) అధ్యక్షులుగా ఓసీపీ-2 అడిషనల్ మేనేజర్ కోల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. సెంటినరీ కాలనీ లో సిఏంఓఏఐ సమావేశం జరిగింది. ఉపాధ్యక్షులుగా ఐఈడి డిజిఎం బీటి మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి గా ఓసీపీ-2 ఈఅండ్ఎం ఎస్ఈ ఎస్.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గా ఓసీపీ-1 డిజిఎం కె.కిషన్, కోశాధికారిగా ఫైనాన్స్ మేనేజర్ బి.విక్రమ్ బాబు ఎన్నికయ్యారు.

## జీఎంలను కలిసిన అధికారుల సంఘం నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ సిఎస్ సీఓఏ క్లబ్ లో బుధవారం రాత్రి ఆర్జీ-3, ఏపిఏ ఏరియా కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కమిటీ సమావేశం జరిగింది. జీఎంలు నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల జీఎం కొలిపాక నాగేశ్వరరావు లు హాజరు కాగా అధికారుల సంఘం నాయకులు సమస్యలు విన్నవించారు. సమస్యల పరిష్కారానికి జిఎంలిద్దరు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్విరోల్మెంట్ డిజిఎం కోలగూర కిషన్, అధ్యక్షులు కోల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బీటి మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎస్.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి కె.కిషన్, కోశాధికారి బి.విక్రమ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్ల దిను మల్లేష్ పై వారింట్ ఇష్యూ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలానికి చెందిన పల్లెర్ల దిను మల్లేష్ పై వారెంట్ ఇష్యూ అయినట్లు కాల్వ శ్రీరాంపూర్ పోలీసులు తెలిపారు. దిను మల్లేష్ పల్లెర్ల అను వ్యక్తి పైన అసరల్లి పోలీస్ స్టేషన్, గడ్చిరౌలి మహారాష్ట్ర లో కేసు ఉంది,అట్టి కేసులో వ్యక్తి కోర్టు కు హాజరు కావడం లేదు మరియు పరారీలో ఉన్నాడు. కాబట్టి అతని పైన వారెంట్ ఇష్యూ అయ్యిందని అతని చివరి లొకేషన్ అనేది కాల్వ శ్రీరాంపూర్ మండల ఏరియా లో వచ్చింది కాబటి గురువారం అసరల్లి పోలీస్ స్టేషన్ నుండి పోలీస్ సిబ్బంది వచ్చి పైన తెలిపిన proclamation నోటీసు ను కిష్టంపేట్ మరియు కాల్వ శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో అతికించి వెళ్లినట్లు తెలిపారు. అతని ఆచూకీ తెలిస్తే , అట్టి వ్యక్తి సెషన్స్ కోర్టు నాగపూర్ ముందు నవంబర్ 18 వరకు హాజరు కావాలని నోటీస్ లో ఉన్నట్లు తెలిపారు.

## నూతన ఎంపిడివో, ఎంపివో లను సన్మానించిన జిల్లా పంచాయితీ అధికారి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల నూతన ఎంపీడీవో సాధినేని ప్రియాంక, ఎంపీవో స్వప్న లను పెద్దపల్లి జిల్లా పంచాయితీ అధికారి వీరబుచ్చయ్య శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సక్రమంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీవో మారుతి తో పాటు మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - 48 గంటల్లో రైతుల ఖాతాలోకి డబ్బులు - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య జూలపల్లి**

మండలంలోని వడ్కాపూర్, కుమ్మరికుంట, జూలపల్లి కోనరావుపేట గ్రామాల్లో సింగిల్ విండో,హాక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు.ఇటీవల గుండెపోటుతో మరణించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గండు సంజీవ్ ను గుర్తు చేసుకుంట వ్యవసాయ మార్కెట్ లో ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన 17 శాతం తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే



కొనుగోలు చేసి 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తారని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటినుండి 5వ సారి కొనుగోల్లు జరుపుతున్నామని, ఎప్పటిలాగే ఏ సెంటర్లో కూడా రైతులకు ఎలాంటి కటింగులు లేకుండా కొనుగోళ్లు పూర్తి చేస్తామన్నారు.వడ్లను అమ్మి ట్రక్ షీట్లు పొంది రైతులు ఇండ్లలో ఉండచ్చని, రైస్ మిల్లులకు తిరగాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తమకు రైతులు నేరుగా సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య, ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్ము పోచాలు, నాయకులు లోక జల పతి రెడ్డి, మెతుకు కాంతయ్య,బండి స్వామి,ఈర్ల స్వామి, సొసైటీ సీఈవో గీస సురేష్, నిర్వాహకులు రైతులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

### - టీ బిసీ జేప సీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్.

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



బీసీ బిల్లును కేంద్రప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో చేర్పించాలనే డిమాండ్ తో బీసీ ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేస్తామని టీ బీసీ జేఏ సీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. గురువారం బీసీ సంఘాలు జేఎ సీ జిల్లా సంఘాల ఆధ్వర్యంలో తహసీల్ చౌ రాస్తాలో అంబేద్కర్ విగ్రహం కు బీసీ బిల్లు అమలు చేయాలనే డిమాండ్ తో కూడిన వినతిపత్రం ను హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘాల ప్రతినిధులు సమర్పించారు. అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ మేమెంతో మాకంత రిజర్వేషన్ లు ఇవ్వాల్సిందేనని, దేశ సంపదను సృష్టించే బీసీ లకు రాజకీయ రిజర్వేషన్ లు లేని కారణం గా అన్ని రంగాల్లో వెనుక బడి పోతున్నామన్నారు. ఈ కార్యక్రమం లోబీసీ జేఏ సి నాయకులు చింతల గంగాధర్,గంగము జలజ, కస్తూరి శ్రీమంజరి, లక్ష్మి,పెండెం గంగాధర్, గంగిపల్లి వేణు మాధవ్,గుగ్గిళ్ల సత్యనారాయణ, గాజుల శ్రీనివాస్,గాజుల నాగరాజు, అనుమల్ల సమ్రాట్,చేని తిరుపతి,రాపర్తి రవి, ఒరుగంటి భార్గవ్ రామ్,బింగి రాజేశం, బోగోజీ ముకేశ్ ఖన్నా,తదితరులు పాల్గొన్నారు.

## జీవన ఎరువులను రెట్కతులు సక్రమంగా వినియోగించుకోవాలి

### - మండల వ్యవసాయధికారి యోగిత

**సూర్య - కథలాపూర్**




ఫాస్పరస్ సాల్యూబై లైజింగ్ బ్యాక్టీ రియా బాస్పరపు జీవన ఎరువు లను రెట్కతులు సక్రమంగా వినియోగించుకోవాలి మండల వ్యవసాయాధి కారి యోగిత పేర్కొన్నారు.గురువారం ఆమె మండల కేంద్రంలోని వ్యవసయా ధికారి కార్యాలయంలో మాట్లాడుతూ భాస్వరం ఎరువులను పంటలకు వేసినప్పుడు భూమిలో 60 శాతం మొక్కలు గ్రహించుటకు వీలు లేకుండా ఉంటుందని, అలాంటపుడు పి ఎస్ బి జీవన ఎరువును వినియోగించడం వలన అది భూమిలో ఉన్న భాస్వరం ను కరిగించి మొక్కలకు అందిస్తుందని అన్నారు.ఈ పి ఎస్ బి ని 3 కేజీల కల్చర్ పొడిని 100 కె జి ల మాగిన పశువుల ఎరువు తో కలిపి ఆఖరి దుక్కిలో తేమ ఉన్నప్పుడు కలిపి దున్నుకోవాలని సూచించారు.ఈ సంధర్భంగా ఎ ఇ వో సంధ్య తదితరులు ఉన్నారు.

## వ్యాపార ప్రకటనలకు అడ్డాగా మారిన కొత్తపల్లి సులబ్ కాంప్లెక్స్:

### - కవ్వంపల్లి అజయ్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి

**సూర్య కొత్తపల్లి**




కొత్తపల్లి పట్టణంలో బస్టాండు వద్ద ఉన్న సులబ్ కాంప్లెక్స్ వాడుకలో లేనందున వ్యాపార ప్రకటనలకు అడ్డాగా మారింది. అక్కడే ఆటోలు నిలుపుతారు, అక్కడే కొంతమంది కూరగాయలు అమ్ముతారు. నిత్యం రద్దీగా ఉండి ఎక్కువమంది మహిళలు ప్రయాణం చేసే ఈ ప్రాంతం వారి కాలకృత్యాలు తీర్చుకోవ డానికి మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి సులబ్ కాంప్లెక్స్ ను వాడుకలోకి తీసుకురావాలని సిపిఎం పార్టీ మండల అధ్యక్షులు కవ్వంపల్లి అజయ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున కొత్తపల్లి పట్టణంలో ధర్నా చేస్తామని అన్నారు.

## వీణవంకలో అక్రమ ఇసుక రవాణా పై ఉక్కుపాదం

### - ట్రాక్టర్ సీజ్, యజమాని పై కేసు నమోదు

**సూర్య వీణవంక**

మండలంలోని కోర్కెల్ మానేరు వాగు నుంచి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను వీణవంక ఏఎస్ఐ వెంకట్ రెడ్డి పట్టుకున్నారు. ?కోర్కెల్ మానేరు వాగులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిఎస్ 02 టి 3618 నంబర్ గల ట్రాక్టర్‌ను ఏఎస్ఐ వెంకట్ రెడ్డి తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. ట్రాక్టర్‌ను వెంటనే వీణవంక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ యజమాని అయిన సంపంగి రాములు తండ్రి పోషయ్య పై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఈ విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదని ఏఎస్ఐ హెచ్చరించారు.

## సింగరేణి పుట్ బాల్ విజేత ఆర్జీ-3 & భూపాలపల్లి జట్టు

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి ఫుట్ బాల్ విజేతగా ఆర్జీ-3 & భూపాలపల్లి జట్టు గెలిచాయి. గురువారం కంపెనీ స్థాయి ఫుట్ బాల్ ఫైనల్ పోటీలు మణుగూరు డివిజన్ లో నిర్వహించారు. ఈ పోటీలలో ఆర్జీ-3& భూపాలపల్లి జట్టు, ఆర్జీ-1 & ఆర్జీ-2 జట్టు తలపడ్డాయి. 2.0 పాయింట్లతో ఆర్జీ-3 & భూపాలపల్లి జట్టు విజేతగా నిలిచింది. విజేతలకు అధికారులు బహుమతులను అందజేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించిన పోలీసులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీకాలనీ లోని మార్కెట్ చౌరస్తా లో గురువారం రాత్రి పోలీసులు ఆకస్మిక వాహనాల తనిఖీ నిర్వహించారు. రామగిరి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ బోట్ల చేరాలు లారీలు, ద్విచక్ర వాహనాలను ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. బ్రీత్ అనలైజర్ ను వాహనదారుల నోటిలో ఉంచి ఊదించి తనిఖీలు చేశారు.

## మంత్రి అడ్లూరికి కృతజ్ఞతలు తెలిపిన ఎస్సి సంక్షేమ వసతి గృహ అధికారులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల ప్రభుత్వ ఎస్సి బాలుర వసతి గృహం -%××% లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి బి. హిమేచంద్ర పిడుగుపాటుకు గురి కాగా విద్యార్థికి వైద్య చికిత్స కోసం రూ. 18,18,842 ఖర్చవడం జరిగింది. ఈ విద్యార్థి చికిత్స కోసం అయిన ఖర్చును మొత్తం ప్రభుత్వమే భరించింది. ఇట్టి డబ్బులు విడుదల కొరకు, అన్ని బిల్లులు పాస్ కావడం కొరకు సహకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె.రాజ్ కుమార్, ఎస్.సి. సంక్షేమ వసతి గృహ అధికారులు ఆఫీస్ సిబ్బంది కలిసి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ, వసతి గృహ విద్యార్థులకు సంబందించిన డైట్, కాస్మోటిక్, వసతి గృహ రెంట్ చార్జీలు విడుదల చేయడం జరిగిందని, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం క్రింద విదేశాలలో పి.జి. చదువుతున్న విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 20 లక్షలు ఇటీవలే విడుదల చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల చదువు విషయములో సంక్షేమ అధికారులు శ్రద్ధ వహించాలని, చలికాలం వచ్చినందున విద్యార్థులకు ఉలెన్ బ్లాంకెట్స్, స్వెటర్లు సరఫరా విద్యార్థులు వేడి నీటితో స్నానం చేయుటకు సోలార్ వాటర్ హీటర్స్ సరఫరా చేయుటకు సోమవారం లోపు నివేదికలు సమర్పించాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కె.రాజ్ కుమార్, కార్యాలయ సూపరింటెండెంట్ ఎం.డి. జావీద్ ఇక్బాల్ , సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కె. శ్రీనివాస్, వసతి గృహ సంకేమ అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## సింగరేణి వెబ్ సైట్ లో సమాచార హక్కు (ఆర్.టి.ఐ)లో పేర్లు మారాయి

### -అధికారులు స్పందించారు -సూర్య ఎఫెక్ట్

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థ వెబ్ సైట్ లో సమాచార హక్కు (ఆర్.టి.ఐ)లో పేర్లు మారాయి. గురువారం సూర్య దినపత్రిక లో సర్ జరా సింగరేణి వెబ్ సైట్ లో ఉన్నతాధికారుల పేర్లు మారవా, -ఇంత నిర్లక్ష్యం ఎందుకు...? వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. దీంతో వెబ్ సైట్ లో సమాచార హక్కు (ఆర్.టి.ఐ)లో పలు పేర్లను మార్చారు. కొత్తగూడెం కార్పొరేట్ ఆఫీస్ లో జీఎం గుంజపడుగు రఘుపతి స్థానంలో ఆర్.విజయ ప్రసాద్, ఎస్టీపిపి జైపూర్ పవర్ ప్లాంట్ లో జీఎం గా కొండారెడ్డి శ్రీనివాసులు స్థానంలో ఏం.నర్సింహా రావు, మంద మర్రి డివిజన్లో జీఎం జి.దేవేందర్ స్థానంలో నలజాల రాధాకృష్ణ, అదే విధంగా పలువురు అధికారుల పేర్లను వెబ్ సైట్ లో సమాచార హక్కు (ఆర్.టి.ఐ)లో మార్చారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్, డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు ఆగ్రహం వెళ్లబుచ్చినట్లు తెలిసింది.

## 15 వ తేదీన జగిత్యాల జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ సెలక్షన్స్

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15 వ తేది శనివారం రోజున ఉదయం 10 గంటల నుండి జిల్లా క్లబ్ లో టేబుల్ టెన్నిస్ సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతుందని జగిత్యాల జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పోడేటి శ్రీకాంత్ తెలిపారు. ఈ సెలక్షన్స్ లో అండర్ 11,అండర్ 13 ,అండర్ 15,అండర్ 17 ,అండర్ 19 బాయ్స్ అండ్ గర్ల్స్ మరియు మేన్ అండ్ ఉమెన్ విభాగాలలో టేబుల్ టెన్నిస్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సెలక్షన్స్ లో ఎక్కువ సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని వారి ప్రతిభను నిరూపించుకోవాల్సిందిగా కోరారు. జిల్లా స్థాయిలో సెలెక్ట్ అయిన క్రీడాకారులను ఈ నెల 28,29, 30 తేదీలలో హైదరాబాదులో మొయినాబాద్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయటం జరుగుతుందని తెలిపారు.పోటీలో పాల్గొనే క్రీడాకారులు పూర్తి వివరాలకై ఈ నెంబర్ 7674949259లో సంప్రదించగలరని కోరారు.

## దేవునిపల్లి జాతర ఆదాయం 16.07లక్షలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలంలోని దేవుని పల్లి గ్రామంలో జరిగిన లక్ష్మీ నృసింహ స్వామి జాతరలో హుండీ లను లెక్కింపు దేవదాయశాఖ ఇన్స్పెక్టర్ పాము సత్యనారాయణ, ఆలయ కార్య నిర్వహణ అధికారి ముద్దసాని శంకర్ సమక్షంలో జరిపారు. భక్తులు వేసిన కానుకలు, హుండీ , టెండర్లు మరియు సేవ టిక్కెట్ల ద్వారా రూ. 16 లక్షల 07వేల 218 వచ్చినట్లు వారు తెలిపారు. టెండర్ల ద్వారా రూ . 6,01000, టిక్కెట్ల ద్వారా రూ. 2,55,065, హుండీ ద్వారా రూ.682753, తై బజార్ ద్వారా 68400 అలాగే మిశ్రమ బంగారం 3 గ్రాములు, వెండి 365గ్రాములు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొడ్డుపల్లి సదానందం, ఆలయ అర్చకులు శ్రీకాంతాచార్యులు, రామాచార్యులు, సేవా సభ్యులు సిబ్బంది వున్నారు.

# "వందేమాతరం" తో ప్రజల్లో దేశభక్తి

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

**సూర్య, హుజురాబాద్**

స్వాతంత్ర ఉద్యమ సమయంలో కోట్లాది మంది భారతీయుల్లో వందేమాతరం గేయం దేశభక్తిని రగిలించిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయంలో భాగంగా బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సామూహిక వందేమాతరం గేయాలాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం గీతం స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, భారతీయుల్లో చైతన్యాన్ని, స్ఫూర్తి, దేశభక్తిని రగిల్చిందన్నారు.



నవంబర్ 26 వరకు జిల్లాలోని అన్ని మండలాల్లో వందేమాతరం గేయాన్ని ఆలపించడానికి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, మండల అధ్యక్షుడు రాముల కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, గంగిశెట్టి ప్రభాకర్, శ్రీనివాస్, గంగిశెట్టి రాజు, రాజిరెడ్డి, తిప్పబత్తిని రాజు, యాంసాని శశిధర్, అంకతి వాసు, కొలిపాక శ్రీనివాస్, నల్ల సుమన్, పోతుల సంజీవ్, గంట సంపత్, వొడ్నాల చంద్రిక, మోతె తిరుపతి, అడ్వకేట్ భూమిరెడ్డి, అమరేందర్ రెడ్డి, గూడూరు సత్యనారాయణ రెడ్డి, రవీందర్ రెడ్డి, నాంపల్లి సుమన్, మునిగంటి నాగరాజు, రాజేష్ కన్నా, దేవేంద్ర, పల్లె వీరయ్య, భాస్కర్ యాదవ్, పున్నం చందర్, పవన్ కొడిమ్యాల, కొలిపాక వెంకటేష్, పంజాల లక్ష్మి, సాయిబాబా, నాగరాజు, తిరుపతి, సంతోష్, సాల్ మోహన్, రవి, రాజశేఖర్, రాజిరెడ్డి, ఉమాశంకర్, విజయ్, అనిల్, వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## బీసీ లా ధర్నా పోరాట దీక్ష

**- బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలయ్యేంత వరకు పోరాటం ఆగదు.**
**- గీకురు రవీందర్, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు.**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండల కేంద్రములో బీసీల ధర్మ పోరాట దీక్ష కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు మండల బీసీ సంఘం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలయ్యేంత వరకు పోరాటం కొనసాగించి, హక్కులను సాధించుకుంటామన్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో జనాభా దామాషా పద్ధతిలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం రాజ్యాంగబద్ధమని, దేశములో బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభ్యున్నతి ప్రభుత్వాల లక్ష్యమన్నారు. అగ్ర కుల ఆధిపత్యములో నడిచే రాజకీయ పార్టీలన్నీ బీసీలను ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకుంటున్నారన్నారు. 2019లో బీజేపీ ప్రభుత్వం 10శాతం కూడా లేని అగ్రకులాలకు ఇ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్ కల్పించినప్పుడు, 56శాతం ఉన్న బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో అభ్యంతరం ఏమిటో చెప్పాలన్నారు. ఎడ్డి తెలంగాణ, గుడ్డి తెలంగాణా కాదని, చైతన్య స్ఫూర్తితో, త్యాగాలతో ఎన్నో ఉద్యమాలకు ఊపిరిలూదన్నారు. ఏ రాజకీయ పార్టీయైన, నాయకుడైన కుట్ర పూరితంగా వ్యవహారిస్తే బీసీల ఆక్రోశానికి గురై, రాజకీయ సమాధి కాక తప్పదన్నారు. తెలంగాణ అసెంబ్లీ తీర్మానాన్ని గౌరవించి, కేంద్ర ప్రభుత్వం తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ సవరణ చేసి రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో మండల అధ్యక్షులు శ్రీరామోజు రాజ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాళ్ల నరేష్, జిల్లా కార్యదర్శి చెల్పురి విష్ణుమా చారి, గ్రామ శాఖల అధ్యక్షులు సిరవేణి సంపత్, పెసరి మొగిలి, కందుకూరి శ్రీనివాస్, పెసరి శ్రీనివాస్, సుధగోని రాజు, మూసాపూర్ సంపత్ కోశాధికారి పెసరి శ్రీనివాస్,సోషల్ మీడియా ఇంచార్జ్ గుజ్జుల రాజు, చొప్పదండి సాయికుమార్ బిసి సంఘం మండల నాయకులు నిలిగొండ దశరథం, అనువోజు బాలకృష్ణ చారి, నిలిగొండ కిషన్, రామ్మెట్టి లక్ష్మీనరసింహ, జింకల హరీష్, అనువోజు వెంకటాద్రి, పొన్నం రాజు, కాశవెని ఐలయ్య, పొగాకుల హరీష్, పొన్నం కనకయ్య, గోపగోని అనిల్, జింకల రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**- మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి**

**సూర్య, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి రేకుర్తిలోని హనుమాన్ నగర్ లో మాట్లాడుతూ తెలిపారు . ఈ సందర్భంగా అన్ని వర్గాలకు హామీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చినదని కానీ ఇంకా కూడా హామీలను పూర్తిస్థాయిలో అమలు పరచలేదు అని తెలిపారు. విద్యార్థులకు ఇచ్చిన స్కాలర్షిప్ల రియంబర్స్మెంట్ ల హామీని నెరవేర్చి ఆదుకోవాలని కోరారు. విద్యార్థులు స్కాలర్షిప్ల రియంబర్స్మెంట్లు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని పేర్కొన్నారు. ఆయన వెంట పలువురు బి.ఆర్.ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

**సూర్య జమ్మికుంట**



చదువు ప్రతి ఒక్కరి హక్కు అని ప్రాథమిక దశ నుండే మంచి క్రమశిక్షణతో విద్యార్థులు చదువు కొని భావి భారత పౌరులుగా ఎదగాలని పి ఎస్ కే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పొనగంటి సాత్విక్ పటేల్ పిలుపునిచ్చారు.జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం లోని మండల ప్రాథమిక పాఠశాల లో పొనగంటి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పి ఎస్ కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట టౌన్ ఎస్ఐ సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి పర్యటన

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల జడ్పీహెచ్ఎస్ ను విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి గురువారం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా పాఠశాలలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలు, న్యూస్ ఛానల్ నిర్వహణ, ఇంగ్లీష్ సబ్జెక్టుల బోధన గురించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల న్యూస్ ఛానల్ పై విద్యార్థుల ప్రతిభను మెచ్చుకొని, తన వద్ద ఉన్న పెన్ను బహుకరిం చారు. విద్యార్థుల ఎగ్జామ్ ప్రాజెక్టులను పరిశీలించి వారి విధివిధానాల గురించి చర్చించారు. అనంతరం పాఠశాల ఆవరణలోని పరిసర ప్రాంతా లను సందర్శించి, రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. ఆటలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. రాబోయే రోజుల్లో పాఠశాలలు మరింత అభివృద్ధి పథంలో నడవాలని పలు సూచనలు అందించారు. అదే విధంగా అంగన్వాడి సమస్యలను అడిగి తెలుసుకొని వారి సమస్యలను త్వరలోనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకిడే, డీఈవో శ్రీరామ్ మొండయ్య, ప్లానెట్ కో ఆర్డినేటర్ జంబో శ్రీనివాస్, ఎమ్మార్వో అనుపమ రావు, ఎంపీఓ సురేందర్, ఎంఈఓ శోభారాణి, జిసిఈఓ కృపారాణి, అశోక్ రెడ్డి, హెచ్ఎం సంపత్ కుమార్ లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన కేంద్ర మంత్రి సంజయ్

**సూర్య, వీణవంక**



కరీంనగర్లోని కొండా సత్యలక్ష్మి కన్వెన్షన్లో వీణవంక మండల బిజెపి సీనియర్ నాయకులు పెద్ది మల్లారెడ్డి కూతురు వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ విచ్చేసి, నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంగోపాల్ రెడ్డి, సురేష్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఆది రెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిచర్ల రాజు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, నాయకులు మతిన్, సంపత్ రెడ్డి, శంకర్, హరీష్ తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

**సూర్య కొత్తపల్లి కరీంనగర్ రూరల్**




కరీంనగర్ రూరల్, పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా తీగలు గుట్టపల్లిలోని రైల్వే గేటు వద్ద మరియు బొమ్మకల్లోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు, వివరాల్లోకి వెళితే గొల్లపల్లి గ్రామం సుల్తానాబాద్ మండలానికి చెందిన బొంకురి నరేష్ మరియు పున్న గంగరాజు అనువారు తమ ట్రాక్టర్ మరియు ట్రైలర్ల నందు ఇసుకను అక్రమంగా కరీంనగర్ వైపు తరలిస్తున్న క్రమంలో పోలీసులు తీగలగుట్టపల్లి లోని రైల్వే గేటు వద్ద పట్టుకున్నారు . బొమ్మకల్ గ్రామానికి చెందిన ఏడేల్లి రాజు అనునతడు తన ట్రాక్టర్ మరియు ట్రైలర్ నందు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా బొమ్మకల్ లోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు, పై ముగ్గురి మీద కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపారు .మరొక సారి అక్రమ రవాణా చేయకుండా కరీంనగర్ రూరల్ ఏంఆరో ముందు హాజరు పరచి మూడు లక్షల పూచికత్తుతో బైండోవర్ చేయడమైనది అని కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

## హాకీ క్రీడాకారులకు ఘన సత్కారం

**సూర్య, హుజురాబాద్**



దేశంలో హాకీ క్రీడా ప్రారంభమై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కరీంనగర్ లో జరిగిన హాకీ పోటీలో ప్రతిభ కనబరిచిన హుజురాబాద్ హాకీ క్రీడాకారులకు గురువారం రాత్రి హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఘన సత్కారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన హాకీ క్రీడా పోటీలలో హుజురాబాద్ హాకీ బాల, బాలికలు కరీంనగర్ జట్టు పై విజయం సాధించారు. ఈ సందర్భంగా వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ హాకీ అసోసియేషన్ అధ్యక్షులు తోట రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి బొడిగె తిరుపతి, హాకీ క్లబ్ మాజీ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, హాకీ క్రీడాకారులు బి. శంకర్, శ్యాం సుందర్, రవి కుమార్, సంజు, రాజేష్, పవన్, వంశీ, వెంకటేష్, పరబ్రహ్మం కుమార్ పాల్గొన్నారు.

## అనుమతి లేని క్లినిక్ మూసివేత

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలో సెరా లైఫ్ అనే పేరుతో నడుస్తున్న క్లినిక్ ను గురువారం డిప్యూటీ డి ఎం హెచ్ ఓ హుజురాబాద్ డాక్టర్ చందు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది తనిఖీ లో భాగంగా ఎటువంటి రిజిస్ట్రేషన్ లేకుండా క్లినిక్ నడుపుతున్నారని చట్టపరంగా రిజిస్ట్రేషన్ చేసుకొని క్లినిక్ ను నడుపుకోవాలని రిజిస్ట్రేషన్ వచ్చే వరకు క్లినిక్ ను మూసివేయాలని క్లినిక్ ను నడుపుతున్న వ్యక్తికి సూచించారు,ప్రజలు ఎవరైనా అర్హత గల వైద్యులచే వైద్యం చేయించుకో వాలని అర్హత లేని వైద్యులచే వైద్యం చేసుకోవద్దని ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తనిఖీలో రాజేందర్ రాజు సబ్ యూనిట్ ఆఫీసర్, సిబ్బంది నరేందర్ పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ దొంగతనం

**- కేసు నమోదు... దర్యాప్తు ప్రారంభం**

**సూర్య, వీణవంక**

ఐలాబాద్ గ్రామ శివారులో గల స్వర్ణలత గార్డెన్స్ వెనుక వైపున ఉన్న బొడ్డు రవీందర్ అనే రైతుకు చెందిన వ్యవసాయ భూమిలో ఏర్పాటు చేసిన 25 కెవిఏ ట్రాన్స్ఫార్మర్ను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి, అందులోని విలువైన కాపర్ వైరును దొంగిలించారు. ఈ సంఘటనపై చల్లూరు ఏఈ (అసిస్టెంట్ ఇంజనీర్) కాత్రమళ్ళ శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు వీణవంక ఏఎస్ఐ (అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్) వెంకట్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు. దొంగతనం జరిగిన ట్రాన్స్ఫార్మర్ విలువైన రాగి వైరును పోగొట్టుకోవడంతో రైతు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుల కోసం గాలిస్తున్నారు.

# బాల్య వివాహాల రహిత జిల్లాగా నిలవాలి

**- బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి -బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి- గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలి**

**- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఎం చందన - హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**

బాల్య వివాహాల రహిత జిల్లాగా రాజన్న సిరిసిల్ల నిలవాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఎం చందన పేర్కొన్నారు. మిషన్ వాత్సల్యలో భాగంగా బాలల హక్కుల పరిరక్షణ, అమలవుతున్న పథకాలు, బాల్య వివాహాల నిర్మూలన తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మిషన్ వాత్సల్యలో భాగంగా బాల్య వివాహాలు, బాల కార్మికుల కేసులు, వారి హక్కుల పరిరక్షణ తీసుకుంటున్న చర్యలు, వివిధ అంశాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఎం చందన



మాట్లాడారు. బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. బాల కార్మికుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారిని సమీప విద్యాలయాల్లో చేర్పించాలని, అనాథ పిల్లలు, ఆర్థికంగా వెనుకబడిన వారి పిల్లలను రెసిడెన్షియల్ స్కూళ్లలో జాయిన్ చేయాలని సూచించారు. విద్యాలయాలు, హాస్టల్ లో గుడ్ టచ్.. బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్ప్రభావాలపై, 1098 హెల్ప్ లైన్ పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. విద్యార్థులను విద్యా ద్వారా సామాజికంగా, ఆర్థికంగా రాణించేలా తీర్చిదిద్దాలని సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషకాహారం అందించాలని, సేవలపై విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని, చిల్డ్రన్ హోమ్ పనులు పూర్తి చేయిస్తామని, పిల్లల సంరక్షణ, వారి హక్కుల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.సమావేశంలో సీడబ్ల్యూసీ చైర్మన్ అంజయ్య, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, డీ వీహెచ్ఓ రవీందర్ రెడ్డి, డీఈఓ వినోద్ కుమార్, డీఎస్పీ చంద్ర శేఖర్ రెడ్డి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, జీసీడీఓ పద్మజ ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు.

**- ధాన్యం సేకరణలో వచ్చే నష్టం కేంద్రమే భరించాలి.- మేప్మా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్.**

**సూర్య, జగిత్యాల**

కేంద్రం ప్రభుత్వం వరి ధాన్యానికి 2300 మద్దతు ధర ప్రకటించినా ఎఫ్ సి ఐ నిబంధనల వల్ల ధాన్యం సేకరణ తో రాష్ట్రానికి 3వేల కోట్ల నష్టం వస్తుందనీ.అట్టి నష్టాన్ని కేంద్రం ప్రభుత్వమే భరించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల పట్టణ 15వ వార్డు శంకులపల్లి లో మేప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి,వార్డు లో 15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశా రు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రం 2300 మద్దతు ధర ప్రకటించినా %ఖీజ×% నిబంధనల వల్ల రాష్ట్రం ధాన్యం సేకరణ తో రాష్ట్రానికి 3వేల కోట్ల నష్టం వస్తుంది.అట్టి నష్టాన్ని కేంద్రం భరించాలని, రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ధాన్యం ఆరబెట్టి అమ్మడం ద్వారా సరైన మద్దతు ధర పొందవచ్చు అన్నారు. రైతులు నూతన సాంకేతికత ఉపయోగించి,దేశంలో రాష్ట్రములో డిమాండ్ ఉన్న ఉత్పత్తులను పండించి నప్పుడే లాభాలు వస్తాయన్నారు.కండ్ల పల్లి చెరువు పునరుద్ధరణ కు 27 లక్షల మంజూరు చేయటం జరిగిందనీ అధికారుల నిర్లక్ష్యం తో నాసిరకం



పనులు జరిగాయన్నారు.లింగం పేట్, గోవింద్ పల్లి లో మెప్మ వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని దృష్టికి వచ్చింది అని కొనుగోలు కేంద్రం ఏర్పాటు కు కృషి చేస్తా అన్నారు.లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలనీప్లాట్ లు పెట్టేటప్పుడు యజమానులు నిబంధనలు పాటించాలన్నారు. ప్లాస్టిక్ మానవాళికి తీవ్రముప్పుగా పరిణమిస్తోందని ప్లాస్టిక్ నివారణ ప్రజల అందరి బాధ్యత అన్నారు ఎమ్మెల్యే.వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా మెప్మా కు ఆదాయం రావడం అభినందనీయం, మహిళా సంఘాలు స్టీల్ బ్యాంక్ ఏర్పాటు తో శు భ కార్యక్రమాలకు ఇవ్వడం వల్ల ఆదాయం పొందే అవకాశం ఉందని ఆదాయ మార్గాలు సృష్టించుకోవాలని అన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక నిధులు జగిత్యాల కు మంజూరు అయ్యాయనీ, జగిత్యాల అభివృద్ధి తన లక్ష్యం అన్నారు ఎమ్మెల్యే. మహిళా సంఘాల అభ్యున్నతి కి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు. పట్టణం నలువైపులా మార్కెట్ లు, పార్కులు ఏర్పాటు చేయటం జరిగిందనీ, 15వ వార్డులో 2 కోట్ల 21 లక్షల తో పనులు జరిగాయని తెలిపారు.రోడ్డు వేసేటపుడు మొక్కలు నాటడం కోసం స్థలం కేటాయించాలని అధికారులకు సూచించారు.పట్టణం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన డి ఈ ఆనంద్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, అడువల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ తోట మల్లికార్జున్, మెప్మ ఎ ఒ శ్రీనివాస్, ఎ ఈ అనిల్, శరన్, టి పి బి ఓ శ్రీకర్, టి ఎం సి రజిత, నాయకులు డిష్ జగన్, కుసరి అనిల్,పిట్ట ధర్మరాజు, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రావు, పంబల రాము, కూతురు రాజేష్, దుమాల రాజ్ కుమార్, శరత్ రావు, కూతురు శేఖర్, లింగారెడ్డి, కోటేశ్వర రావు, ఏనుగుల రాజు, అభి, శ్రీనివాస్, కుసరి రాజు, గాదె కార్తీక్, కుసరి రవి, ఏనుగుల రవి, సాగర్ రాజు, శేఖర్, మల్లయ్య, పాపయ్య, సంకె మహేష్, రహీం ,మున్సిపల్ అధికారులు, వార్డు నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**- డివిజన్ అభివృద్ధి పై ఇంజనీరింగ్ అధికారులతో రివ్యూ... - నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంథని నియోజకవర్గ పరిధిలో వివిధ ఇంజినీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణిత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి సింగరేణి గెస్ట్ హౌస్ లో మంథని నియోజకవర్గం అభివృద్ధి పనులపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. డిసెంబర్ 7 వరకు మిషన్ భగీరథ సంబంధించి మంథని నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు , పైప్ లైన్ పనులు, మరమ్మతు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మంథని నియోజకవర్గ సంబంధించి అడవి సోమనపల్లి యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం సకాలంలో పూర్తి కావాలని కలెక్టర్ తెలిపారు. మంథని పరిధిలోని రామగిరి కేజీబీవీ కాంపౌండ్ వాల్, ఆదర్శ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలో మంజూరు చేసిన అభివృద్ధి పనులను, పీఎం శ్రీ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్ నిర్మాణం, హాస్టల్ భవన నిర్మాణ వేగవంతంగా పూర్తి చేసే విద్యార్థులకు అందుబాటులోకి



తీసుకొని రావాలని అన్నారు. ఈ సమావేశంలో మంథని ఆర్.డి.ఓ. కాసబోయిన సురేష్, మిషన్ భగీరథ ఈఈ ఇంట్రా శ్రీనివాస్, మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సెంటినరీకాలనీలో 50 క్వార్టర్లకు కరెంట్ కట్

**సూర్య, సెంటినరీ కాలనీ**




ఆర్జీ–3 డివిజన్ సెంటినరీకాలనీలో గురువారం పలు క్వార్టర్ లకు అధికారులు కరెంట్ కట్ చేశారు. క్వార్టర్ లలో అనుమతి లేకుండా కిరాయి ఉంటున్న వారిని గుర్తించి కరెంట్ కట్ చేశారు. డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు ఆదేశాలతో విద్యుత్ ను నిలిపివేశారు. ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకరరావు ఆధ్వర్యంలో పర్సనల్, సెక్యూరిటీ సిబ్బంది క్వార్టర్ లలో కిరాయి ఉంటున్న వారిని గుర్తించారు. గతంలో 24 క్వార్టర్ లకు, ప్రస్తుతం 50 క్వార్టర్ లకు విద్యుత్ ను తొలగించారు.



## నిర్మాణంలో ఉన్న పనులు సకాలంలో పూర్తిచేయాలి

**- కలెక్టర్ బి సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

నిర్మాణంలో ఉన్న పనులు సకాలంలో పూర్తిచేయాలని కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఫారెస్ట్ అధికారులతో, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, రోడ్డు భవనాల శాఖ, నీటిపారుదల శాఖ, అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. పంచాయతీరాజ్ శాఖకు 3 రోడ్డులు, ఆర్ అండ్ బి శాఖ కు మూడు రోడ్డులు, నీటిపారుదల శాఖ కు మూడు ప్రాజెక్టులు, 1 రోల్లవాగు 2,మర్రి వాగు 3, వర్రి వాగు ప్రాజెక్టులను పనుల పై ఫారెస్ట్ అధికారులతో సమన్వయం చేసుకొని నిర్దేశించిన అన్ని పనులను సకాలంలో పూర్తిచేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల రాజ గౌడ్, జిల్లా ఫారెస్ట్ అధికారి రవి ప్రసాద్, ఈఈపిఆర్ లక్ష్మణరావు, ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాస్, నీటి పారుదల శాఖ ఈఈ రమేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్లకు ప్రభుత్వం భరోసా

**- రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.**

**సూర్య జగిత్యాల టౌన్**

ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం వయో వృద్ధుల పోషణ సంక్షేమ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ వారికి భరోసా కల్పిస్తున్నదని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఐ.డి వో. సి. హాలులో జిల్లా సంక్షేమ శాఖ ముద్రించిన వయోవృద్ధుల వారోత్సవాల పోస్టర్లని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మంత్రికి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వృద్ధ తల్లిదండ్రులను నిరాదరించే ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల్లోంచి 15 శాతం వరకు చెల్లించేలా ఉత్తర్వులు జారీచేస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా లోని వయోవృద్ధుల కోసం డే కేర్ సెంటర్ మంజూరు చేశామన్నారు. వయోవృద్ధులకు సేవలందిస్తున్న సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను, వారి సంఘ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమం లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, బి. రాజా గౌడ్,జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి. నరేష్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వ నాథం, ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, అశోక్ రావు, కోశాధికారి వి. ప్రకాష్ రావు, యాకోబు హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి, జాతీయ రహదారుల భూసేకరణ సజావుగా జరిగేలా చర్యలు

**- జాతీయ రహదారుల పెండింగ్ పరిహారం చెల్లించాలి**

**- సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి, జాతీయ రహదారుల భూసేకరణ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండల తహసీల్దార్ కార్యాలయంలో సింగరేణి పెండింగ్ భూసేకరణ అంశం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం పేట, రామయ్య పల్లి, ఆదివారంపేట గ్రామాలలో సింగరేణి సంస్థ అవసరమైన భూసేకరణ సంబంధించి వివరాలు అందించారని, ఎస్.డీ.సీ, ఎంపీడీఓ, తహసీల్దార్, సింగరేణి సంస్థ



అధికారులు సమన్వయంతో పని చేస్తూ సజావుగా భూసేకరణ జరిగే విధంగా చూడాలని అన్నారు. రామగిరి మండలం లో జాతీయ రహదారికి సంబంధించి పెండింగ్ పరిహార చెల్లింపులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కాసబోయిన సురేష్, రామగిరి తహసీల్దార్ పర్న%శీ%ది సుమన్, ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు, ఎంపీడీఓ బద్రి శైలజారాణి, ఎంపీఓ మౌనిక, ఎస్టేట్ ఆఫీసర్ కనవేన ఐలయ్య, డిప్యూటీ తహసీల్దార్ సూదాటి కోటేశ్వర్ రావు పోచన్న, ఇష్టవేని మౌనిక, సూపరెండెంట్ దేవరకొండ ఉమేష్, ఎస్టేట్ ఆఫీసర్ లు ఆకుల శైలజ, చందుపట్ల మణిదీప్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బొగ్గు ఉత్పత్తి చేసేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలి

**- ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**

బొగ్గు ఉత్పత్తి చేసేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. గురువారం ఆర్జీ-2 ఏరియా జిఎం కార్యాలయంలో "బొగ్గు నాణ్యత వారోత్సవాలు-2025" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య బొగ్గు నాణ్యత జెండాను ఎగురవేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయకపోతే పోటీ రంగం లో నిలబడటం కష్టతరమని తెలిపారు. బొగ్గు ఉత్పత్తి చేసేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలని కోరారు. నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయడంలో ఆర్జీ-2 ఏరియా సింగరేణి సంస్థ లోనే రెండవ స్థానంలో నిలవడం సంతోషకరమైన విషయం అని తెలిపారు. రాబోయే సంవత్సరం మొదటి స్థానం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఏరియా రక్షణాధికారి సంతోష్ ఉద్యోగులతో బొగ్గు నాణ్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ నాయకులు జిగురు రవీందర్, ఎస్వోటు జిఎం ఏం.రాముడు, ఏరియా అధికార ప్రతినిధి %డ% ఏజీఎం పర్సనల్ పుప్పాల అరవింద్ రావు, ఐఈడీ డిజిఎం చంద్రశేఖర్, వర్క్ షాప్ డిజిఎం రామిరెడ్డి, ఫైనాన్స్ డిజిఎం రామచంద్ర, క్వాలిటీ మేనేజర్ సుభాష్, ఎస్టేట్స్ ఆఫీసర్ సునీత, డివైపిఎంలు వేణుగోపాల్, వంశీధర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎస్. సాధన్, ఐటీ మేనేజర్ అశ్విని, జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మోక్షగుండం విశ్వేశ్వరయ్య విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

**- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఇంజనీరింగ్ విద్యార్థులు మోక్షగుండం విశ్వేశ్వరయ్య ను ఆదర్శంగా తీసుకుని అతని వలే పేరు ప్రఖ్యాతలు సాధించాలని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. మంథని జేఎన్టీయూ హెచ్ యూనివర్శిటీ మంథని కళాశాలలో గురువారం రాత్రి జరిగిన ఫ్రెషర్స్-డే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూహెచ్ డైరెక్టర్ కామాక్షి ప్రసాద్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.మంథని సీఐ బి.రాజు, ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.





## పార్టీ పరంగా వద్దు...చట్టపరంగా రిజర్వేషన్లే ముద్దు

**- రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**

**- సిరిసిల్ల అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీల ధర్మ పోరాట దీక్ష**

**సూర్య సిరిసిల్ల టౌన్**

స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ పరంగా బీసీలకు రిజర్వేషన్లు వద్దని చట్టపరంగానే రిజర్వేషన్లు ముద్దని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు.గురువారం రోజున బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని,పార్లమెంటు లో బీసీ బిల్లుపై తీర్మానం చేసి,రాజ్యాంగ సవరణలో తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలనే ప్రధాన డిమాండ్ తో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీల ధర్మ పోరాట దీక్షను బీసీ జెఏసి ఆధ్వర్యం లో చేపట్టారు.బీసీల ధర్మ పోరాట దీక్ష కు ముఖ్య అతిథిగా విచ్చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం పైన చిత్తశుద్ధితో పనిచేస్తుందని అనుగుణంగా బీసీ కులగణనతో అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి,గవర్నర్ కు పంపిందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పట్టు వీడని విక్రమార్కుల్లా శ్రమించిందని అన్నారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వంతో 42% రిజర్వేషన్లు ఒక్కరోజులోనే సహకారం అవుతాయని పర్శ హన్మాండ్లు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ బిల్లును కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్లో ప్రవేశపెడితే బిజెపి పార్టీ మద్దతు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు గుర్తుచేశారు.బీజేపీ బీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడితే కాంగ్రెస్,అన్ని పార్టీలు బీసీ బిల్లుకు మద్దతిస్తాయని రిజర్వేషన్లు సాధించుకోవచ్చని అన్నారు.న్యాయపోరాటంతో పాటు వీధి పోరాటాలు చేస్తామని వచ్చే పార్లమెంటు సమావేశాలలో బీసీ బిల్లు పెట్టి ఆమోదించాలని పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు.42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు ఎంతకైనా తెగిస్తామని చివరకు ప్రాణ త్యాగానికైనా సిద్ధమని పర్శ హన్మాండ్లు అన్నారు.బీసీల ధర్మ పోరాట దీక్షలో బీసీ సంక్షేమ సంఘం సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్,ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము,కుల సంఘాల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## వీణవంకలో అక్రమ ఇసుక రవాణా పై ఉక్కుపాదం

**- ట్రాక్టర్ సీజ్, యజమాని పై కేసు నమోదు**

**సూర్య వీణవంక**

మండలంలోని కోర్కెల్ మానేరు వాగు నుంచి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను వీణవంక ఏఎస్ఐ వెంకట్ రెడ్డి పట్టుకున్నారు. ?కోర్కెల్ మానేరు వాగులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిఎస్ 02 టి 3618 నంబర్ గల ట్రాక్టర్‌ను ఏఎస్ఐ వెంకట్ రెడ్డి తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. ట్రాక్టర్‌ను వెంటనే వీణవంక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ యజమాని అయిన సంపంగి రాములు తండ్రి పోషయ్య పై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఈ విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదని ఏఎస్ఐ హెచ్చరించారు.

## అడవి పందులు ఢీకొని ద్విచక్ర వాహన దారులకు గాయాలు

**- తాడిచర్ల ఓసీపీలో పనిచేసి ఇంటికి వస్తుండగా ప్రమాదం**

**సూర్య ముత్తారం**



అడవి పందులు ఢీకొని ద్విచక్ర వాహన దారులకు గాయాలు. తాడిచర్ల ఓసీపీలో విధులు ముగించుకుని బుధవారం రాత్రి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్న ఇద్దరికీ ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి సమీపంలోని సందరెల్లి వద్ద అడివి పందులు ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం మండలంలోని కేశనపల్లి గ్రామానికి చెందిన రాంపెల్లి శ్రీధర్ (30) మధుకర్ గౌడ్ లకు (25) లు తాడిచర్ల ఓసిపిలో కొంతకాలంగా కాంటాక్ట్ విధులు నిర్వహిస్తున్నారు. విధులు నిర్వహించుకొని ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా ఎదురుగా అడవి పందులు వచ్చి ఢీకొనడంతో శ్రీధర్ తలకు తీవ్ర గాయాలు కాగా, మధుకర్ కు స్వల్ప గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే బంధువులకు సమాచారం అందించడంతో ముత్తారంలో ఆర్ఎంపీ వైద్యుని వద్ద ప్రథమ చికిత్స అందించి, హుటా హుటిన కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

## జీవితంపై విరక్తితో వృద్ధురాలు ఆత్మహత్య.

**సూర్య ఓదెల**

ఓదెల గ్రామానికి చెందిన రామినేని కనకమ్మ మతిస్థిమితం లేక అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయడంతో గమనించి కుమారుడు ఆసుపత్రికి తీసుకెళ్లగా , చికిత్స పొందుతూ చనిపోయినదని మృతురాలి కుమారుడు రామినేని కుమారస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోత్కపల్లి ఎస్సై రమేష్ తెలిపారు.

## యువకుడు మరణించిన చూపు సజీవం.

**- నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులు.**

**- నేత్రాలను సేకరించిన ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్.**

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



రామగిరి మండలం ఎనిమిదవ కాలనీలోని భాస్కర్‌రావు నగర్‌కు చెందిన బండారి శ్రీనివాస్ (41) నవంబర్ 12న (పెళ్లిరోజు) ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. అప్రతిహతమైన దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చౌడవరపు లింగమూర్తి నేత్రదానం ప్రాముఖ్యత వివరించారు.శ్రీనివాస్ నేత్రాలను దానం చేయడానికి భార్య స్వర్ణలత, తల్లి నాగ మణి, కుమారులు నాగ సుప్రీత్ శివ సాకేత్ అంగీకారం తెలిపారు. ఈ నిర్ణయానికి శ్రీనివాస్ బావమరిది వోడ్నాల రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్ర పోషించారు.తదనంతరం, శ్రీనివాస్ నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్, శ్రీకాంత్ తదితర బంధువులు పాల్గొని నేత్రదాతకు నివాళులు అర్పించారు.విషాదంలో కూడా ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించేందుకు ముందుకొచ్చిన శ్రీనివాస్ కుటుంబాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, గౌరవాధ్యక్షులు కమాన్పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ముఖ్య సలహాదారు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కె.ఎస్. వాసు, సలహాదారు లగిశెట్టి చంద్రమౌళి, మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి, పెద్దపెల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, కాలనీ అధ్యక్షులు అనంతరాములు, కమాన్పూర్ లయన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్, కోశాధికారి డా. విజయకుమార్ అభినందించారు.

## జీవన ఎరువులను రెట్కతులు సక్రమంగా వినియోగించుకోవాలి

**- మండల వ్యవసాయధికారి యోగిత**

**సూర్య - కథలాపూర్**

ఫాస్పరస్ సాల్యూబై లైజింగ్ బ్యాక్టీ రియా బాస్వరపు జీవన ఎరువు లను రెట్కతులు సక్రమంగా విని యోగించుకోవాలి మండల వ్యవసాయాధి కారి యోగిత పేర్కొన్నారు.గురువారం ఆమె మండల కేంద్రంలోని వ్యవసయాధికారి కార్యాలయంలో మాట్లాడుతూ భాస్వరం ఎరువులను పంటలకు వేసినప్పుడు భూమిలో 60 శాతం మొక్కలు గ్రహించుటకు వీలు లేకుండా ఉంటుందని, అలాంటపుడు పి ఎస్ బి జీవన ఎరువును వినియోగించడం వలన అది భూమిలో ఉన్న భాస్వరం ను కరిగించి మొక్కలకు అందిస్తుందని అన్నారు.ఈ పి ఎస్ బి ని 3 కేజీల కల్చర్ పొడిని 100 కె జి ల మాగిన పశువుల ఎరువు తో కలిపి ఆఖరి దుక్కిలో తేమ ఉన్నప్పుడు కలిపి దున్నుకోవాలని సూచించారు.